జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
సోమవారం | 23 | జూన్ | 2025 ◆ పేజీలు : 4



## మధిర జమలాపురం మైలవరం విజయవాడ ఎక్స్ప్రెస్ బస్సు సర్వీస్ ప్రారంభం



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** సోమవారం నాడు మధిర డిపో పరిధి లో గల జమలాపురం నుండి మైలవరం మీదుగా విజయవాడ కు కొత్త బస్సు సర్వీస్ ను ప్రారంభిస్తున్నట్లు మధిర డిపో మేనేజర్ D. శంకర్ రావు గారు ఒక ప్రకటన లో తెలియజేసారు.ఈ బస్సు మధిర లో ఉ.06:00 గ ల కు బయలుదేరి జమలాపురం మైలవరం మీదుగా విజయవాడ కు 08:15 గం. లకు చేరుకొని తిరిగి విజయవాడ లో ఉ.08:30 ని. లకు బయలుదేరి

మిగతా 2 లో...

## అర్హులైన పేదలకు దశల వారీగా
# ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

- ఏదులాపురం మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కృషి
- ఏదులాపురం మునిసిపల్ పరిధిలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రివర్యులు పొంగులేటి

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి:** స్థానిక అర్హులైన పేదలకు దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం మంత్రివర్యులు, ఏదులాపురం మునిసిపల్ పరిధిలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఏదులాపురం మున్సిపల్ ప్రాంతం నాయుడుపేట జంక్షన్ వద్ద 4 కోట్ల రూపాయలతో ఖమ్మం – మహబూబాబాద్ నాలుగు లైన్ల రహదారి విస్తరణ పనులకు, పెద్దతండ గ్రామంలో ఖమ్మం – సూర్యాపేట ఆర్ అండ్ బి రోడ్డు నుండి

మిగతా 2 లో...





## మాదకద్రవ్య రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యం ఇన్స్ పెక్టర్ బాలకృష్ణ

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** మాదకద్రవ్య రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమైనదని ఖమ్మం టూ టౌన్ ఇన్స్ పెక్టర్ బాలకృష్ణ అన్నారు.అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక అవగాహన కార్యక్రమాల నిర్వహణలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నగరంలోని రేవతి సెంటర్ చెందిన యువత కు అవగాహన కార్యక్రమం స్థానిక కవిత డిగ్రీ కాలేజ్ లో ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇన్స్ పెక్టర్ మాట్లాడుతూ సరదా కోసం మొదలైన అలవాటు.. మత్తులోకి నెడుతోందని, గతంలో సిగరెట్, మద్యంతో సరిపెట్టుకునే యువత.. ఇప్పుడు నిషా కోసం గంజాయి, మాదకద్రవ్యాల బారినపడి మత్తుకు బానిసలవుతున్నారని అన్నారు. సమాజంలోని మాదకద్రవ్యాల ముప్పును అంతం చేసే లక్ష్యంతో పోలీస్ కమిషనర్ సునీల్ దత్

మిగతా 2 లో...

## అఖిల చదువుకు ఆటంకం లేకుండా ఆదుకున్న స్ఫూర్తి ఫౌండేషన్




**కల్లూరు, జూన్ 22 (ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని యజ్ఞరాయణ పురం గ్రామానికి చెందిన కంచెపోగు రమేష్, లక్ష్మి ల పెద్ద కుమార్తె అఖిల పులిపాటి ప్రసాద్ నర్సింగ్ కళాశాలలో నర్సింగ్ సెకండ్ ఇయర్ చదువు తుంది. ముగ్గురు అడ్డపిల్లలు అఖిల పెద్దమ్మాయి, ఈమె ఇంటర్ చదువుతున్న సమయంలో తండ్రి గుండె పోటుతో మరణించారు. తండ్రి మరణంతో కుటుంబం ఆర్థికంగా దిక్కు తోచని పరిస్థితుల్లో ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. అఖిల చదువు ఆర్థిక పరిస్థితి వలన చదువు ఆగిపోయే పరిస్థితుల్లో స్ఫూర్తి ఫౌండేషన్ వారు చేసే ఆర్థిక సహాయ కార్యక్రమాలను చూసి ప్రతినిధి వరకా రామారావు ని సంప్రదించారు. రామారావు వీరి పరిస్థితిని గమనించి స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ వ్యాల్ కి వివరించడంతో

మిగతా 2 లో...

## రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా
# మాణిక్యారం వాసి యడ్లపల్లి సంతోష్

**కారేపల్లి, జూన్ 22, ప్రజాజ్యోతి:** రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా సింగరేణి మండలం మాణిక్యారం గ్రామానికి చెందిన యడ్లపల్లి సంతోష్ నియమితులయ్యారు. ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో శనివారం జరిగిన జిల్లా యువజన కాంగ్రెస్ జిల్లా కార్యవర్గ సమావేశం లో యడ్లపల్లి సంతోష్ ని తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియమించారు. జాతీయ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భానువిబ్, జాతీయ ఇంచార్జీ కృష్ణ అల్ల ఆదేశం మేరకు తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ ఖలీద్ అహ్మద్ సూచన మేరకు నియామకం జరిగినట్లు తెలిపారు. గ్రామస్థాయి నుండి, జిల్లా, జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అంచలంచలుగా ఎదిగి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన యడ్లపల్లి సంతోష్ ను మాణిక్యారం గ్రామస్తులతో పాటు, మండల ,జిల్లా ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులు అభినందించారు.



## యన్.టి.ఆర్ విగ్రహావిష్కరణ జయప్రదం చేసినవారందరికీ శిరస్సు వంచి కృతజ్ఞతలు

- ఖమ్మం పార్లమెంటరీ కన్వీనర్ డాక్టర్ రామనాథం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** శనివారం జిల్లాలోని వైరా మండలం ఖానా పురం, బోనకల్ మండలం రాయన్నపేట, ఎర్రుపాలెం మండలం భీమవరం గ్రామాల్లో జరిగిన నందమూరి తారక రామారావు విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరైన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర, జిల్లానాయకులు, మండల కమిటీలు, గ్రామశాఖల కమిటీలు, అనుబంధ సంఘాలైన తెలుగు రైతు, తెలుగు మహిళ, ఐటిడిపి ప్రతినిధులు, కార్యకర్తలు, టిడిపి అభిమానులు తదితరులందరికీ తెలుగుదేశం పార్టీ ఖమ్మం పార్లమెంటరీ కన్వీనర్ డాక్టర్ వాసి రెడ్డి రామనాథం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. కార్లు,బైక్ ర్యాలీతో, బాణసంచా,డిజె సంబరాలు, కోలాటం ఆటలతో కార్యకర్తలు, అభిమానులు పండుగలా విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారని, యిదే ఉత్సాహంతో రాబోయే అన్ని ఎన్నికల్లో కలిసికట్టుగా విజయం సాధించే దిశగా అందరూ కృషి చేయాలని డాక్టర్ రామనాథం కోరారు.

## ప్రపంచ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం అవగాహన ర్యాలీ




- ఇన్స్ పెక్టర్ మోహన్ బాబు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక మాదకద్రవ్య రహిత సమాజాన్ని ని ర్మించే లక్ష్యంలో యువత భాగస్వామ్యం కావాలని ఖమ్మం త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ మోహన్ బాబు పిలుపునిచ్చారు.అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్విని యోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినాన్ని పురస్కరించుకుని ఖమ్మం త్రీ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో ప్రకాష్ నగర్ లో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై ప్రతి ఒక్కరికీ సమగ్ర అవగాహన అవసరమని అన్నారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం అనేది వ్యక్తిగతంగానే కాకుండా కుటుంబం, సమాజం, దేశం పైన కూడా ప్రతికూల ప్రభావాన్ని కలిగిస్తుందని అన్నారు. తల్లిదం డ్రులు ఇచ్చిన స్వేచ్ఛను విద్యార్థులు దుర్వినియోగం చేసుకోకుండా నైతిక విలువలు అలవర్చుకొని ఉజ్వలభవిష్యత్తుకు పునాది వేయాలని అన్నారు.

## మధిర జమలాపురం మైలవరం విజయవాడ ఎక్స్ప్రెస్ బస్సు సర్వీస్ ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి...)

మైలవరం జమలాపురం మీదుగా మధిర కు ఉ.10:45 గం. లకు చేరుకొంటుంది.తిరిగి మధిర లో ఉ.11:00గ.లకు బయలుదేరి అదే రూట్ లో విజయవాడ వెళ్లి అక్కడి నుండి మ.13:30 గ. లకు బయలుదేరి అదే రూట్లో 15:45 ని. లకు మధిర కు చేరుకొంటుంది. తిరిగి మధిర లో సాయంత్రం 16:00 గం, లకు బయలుదేరి జమలాపురం – మైలవరం – మీదుగా విజయవాడకు 18:15గ.లకు చేరుకొంటుంది. తిరిగి విజయవాడలో 18:30 గం.లకు బయలుదేరి అదే రూట్ లో మధిరకు 20:45ని.లకు చేరుకొంటుంది. ఈ కొత్త సర్వీస్ ను ఆ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అఖిల చదువుకు ఆటంకం లేకుండా ఆదుకున్న స్ఫూర్తి ఫౌండేషన్

(మొదటి పేజీ తరువాయి...)

వెంటనే అఖిల చదువుకు సంవత్సరానికి అయ్యే ఫీజు 60,000/– ల చెక్ ను రామారావు ద్వారా విద్యార్థికి స్ఫూర్తి ఆఫీస్ నందు ఆదివారం అందించటం జరిగింది.ఇంతటి గొప్ప సహాయాన్ని అందించిన స్ఫూర్తి ఫౌండేషన్ ధాతలకు అఖిల కుటుంబికులు బంధువులు కృతజ్ఞతలు తెలియచేసారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు నాగరాజు నెంబర్ వెంకటి జానపాటి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వర్గ ఐక్యతా పోరాటమే ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ ఎఫ్ విధానం

- ఆర్టీసీ పరిరక్షణ,కార్మిక వర్గ హక్కులు సౌకర్యాల కోసం పోరాటాలకు సిద్ధం కండి
- సిఐటియు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ పిలుపు




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక ఆర్టీసీ కార్మికుల ఐక్యతకు వారధిగా పోరాటాల సారథిగా,కార్మిక వర్గ ఐక్యత పోరాటం నినాదమే ఎస్ డబ్ల్యూ ఎఫ్ విధానమని,కార్మికులు ఐక్యంగా పోరాడితేనే సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని,ఆర్టీసీ కార్మిక వర్గానికి నష్టం కలిగించే ప్రభుత్వ యాజమాన్య విధానాలకు వ్యతిరేకంగా నికరంగా పోరాడే సంఘం ఎస్ డబ్ల్యూ ఎఫ్ మాత్రమేనని భారత కార్మిక సంఘాల కేంద్రం(సిఐటియు)తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ పేర్కొన్నారు.ఆదివారం ఖమ్మంలోని నేపాల్ దేవ్ భట్టాచార్య నగర్,యర్రా శ్రీకాంత్ ప్రాంగణం (ఐఎంఏ హాల్)లో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నాలుగవ రాష్ట్ర మహాసభల రెండో రోజు పాలడుగు భాస్కర్ ప్రధాన వక్తగా గా పాల్గొన్నారు.ఆర్టీసీలో సుదీర్ఘకాలం సాగిన 55 రోజుల సమ్మెలో ఆర్టీసీ ఉద్యమానికి సిఐటియు అండగా నిలిచిందన్నారుఆర్టీసీని పరిరక్షించే సాధనం ఐక్యతా పోరాటమే అని ఆ నినాదం మనదే అని ఇప్పుడు అందరి నోటా ఐక్యపోరాటాల వర్ధిల్లాలి అనే నినాదం వస్తుందని పేర్కొన్నారు.ఆర్టీసీ కార్మికులు అనుభవిస్తున్న కష్టాలు,ఆర్టీసీ ప్రైవేటీకరణ, కాంట్రాక్టీరణ,ఔట్సోర్సింగ్ విధానాలు, ఎలక్ట్రికల్ బస్సులు,పెరిగిన పనిభారాలు అన్నీ కూడా ప్రభుత్వాలు అనుసరిస్తున్న నయా ఉదారవాద విధానాల ఫలితమే అన్నారు.కార్మికుల సంక్షేమం గానీ, వేతనాల గురించి గానీ,పని గంటల గురించి గానీ ప్రభుత్వాలు,యాజమాన్యాలు ఆలోచించడం లేదన్నారు.కార్మిక సంఘాలు లేని ప్రపంచం,కార్మిక సంఘాలు లేని భారతదేశం కోసం ప్రభుత్వాలు ఆలోచిస్తున్నాయన్నారు.స్వాతంత్ర పోరాటంలో బ్రిటిష్ పాలకులనే ఎదిరించి పోరాడిన కార్మిక వర్గం భారతదేశంలో ఉందని ఆస్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని జూలై 9వ తేదీన దేశవ్యాప్తంగా కార్మికవర్గం చేస్తున్న సార్వత్రిక సమ్మెలో ఆర్టీసీ కార్మిక వర్గం సంపూర్ణంగా పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ఉమెన్ కోఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ ఎస్వీ రమ మాట్లాడుతూ పని ప్రదేశాల్లో మహిళల సౌకర్యాల గురించి మహిళా హక్కుల గురించి చర్చించాలని శ్రామిక మహిళలకు అండగా నిలవాలని మహిళలు పోరాటాలకు రావాలని పిలుపునిచ్చారు.రెండు రోజులపాటు జరిగిన స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాలుగవ మహాసభలో ఏఐఆర్ టి డబ్ల్యూ ఎఫ్ జాతీయ కార్యదర్శి అర్ముగనాయర్ ఆంధ్రప్రదేశ్ ఎస్ డబ్ల్యూ ఎఫ్ కోశాధికారి దివాకర్ సౌహార్ద సందేశం ఇచ్చారు.ఆర్టీసీ కార్మికులపై పెంచిన పనిభారాలు తగ్గించాలని,రిటైర్ అయిన కార్మికులకు రావలసిన బకాయిలను వెంటనే చెల్లించాలని,మహిళా ఉద్యోగులకు పని ప్రదేశాల్లో సౌకర్యాలు మెరుగుపరచాలని,మహాలక్ష్మి స్కీం నేపథ్యంలో వస్తున్న సమస్యలు పరిష్కరించాలని, ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ విధానాలకు స్వస్తిపలికి రెగ్యులర్ ప్రాతిపదికన ఉద్యోగ నియామకాలు చేపట్టాలని,ప్రయాణికుల రద్దీ కనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచాలని,రిటైర్డ్ ఉద్యోగులకు ఏపీ తెలంగాణ రెండు రాష్ట్రాల్లో ప్రయాణించే విధంగా సూపర్ లగ్జరీ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి బస్సు పాసులు మంజూరు చేయాలని, తదితర 12 తీర్మానాలను మహాసభలో చర్చించి పలు సవరణలతో ఏకగ్రీవంగా ఆమోదించారు.నూతన రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికతో ముగిసిన ఈ మహాసభలో రాష్ట్రంలోని వివిధ డిపోలకు చెందిన 183 మంది ప్రతినిధులు హాజరై కార్యదర్శి నివేదిక తీర్మానాలపై విస్తృతంగా చర్చల్లో పాల్గొన్నారు. భవిష్యత్తు పోరాటాలకు సంబంధించి పలు తీర్మానాలను ఆమోదించారు.మహాసభల జయప్రదం కోసం సహకరించిన ప్రతి ఒక్కరికి ఆహ్వాన సంఘం తరపున కళ్యాణ వెంకటేశ్వరరావు ధన్యవాదాలు తెలిపారు.మహాసభల్లో తమ గళం ద్వారా పాటల తో అలరించిన ప్రజానాట్యమండలి సదానందం బృందానికి ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ఏఐ ఆర్ టి డబ్ల్యూ ఎఫ్ ఖమ్మం జిల్లా నాయకత్వానికి ఆహ్వాన సంఘం ప్రధాన కార్య దర్శి పిట్టల సుధాకర్ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి పిట్టల సుధాకర్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ గడ్డం లింగమూర్తి,ఆర్టీసీ శ్రామిక మహిళ కమిటీ రాష్ట్ర నాయకులు జిల్లా పద్మావతి, ఖమ్మం రీజియన్ అధ్యక్షులు గుండు మాధవరావు,గుగ్గిళ్ళ రోశయ్య, పగిళ్ల పల్లి నరసింహారావు,గడ్డం వెంకటయ్యవీ.రమేష్, బుగ్గవీటి లింగమూర్తి, భాగ్యలక్ష్మి, మల్లికాంబ,పద్మ,విజయలక్ష్మి,సరితసీతారామారావు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

(మొదటి పేజీ తరువాయి...)

శ్రీ యోగానంద సాయి ఆశ్రమం చల్లపల్లి గార్డెన్ వరకు కోటీ 50 లక్షలతో నిర్మించనున్న బి.టి.రోడ్డు నిర్మాణ పనులకు, గుదిమల్ల వాటర్ ట్యాంక్ నుండి బోడగుట్ట డొంక వరకు కోటి 21 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సంవత్సరంన్నర కాలంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమానంగా అమలు చేస్తున్నామని అన్నారు. పేదలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అభివృద్ధి చేపట్టామని అన్నారు. అర్హులైన పేదలందరికీ తప్పనిసరిగా ఇందిరమ్మ ఇండ్లు అందించే బాధ్యత తాను తీసుకుంటున్నానని అన్నారు. రేషన్ కార్డు ఉన్న పేదలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్.ఈ. యాకోబ్, ఇఇ వి. యుగంధర్, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్య రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యం ఇన్స్ పెక్టర్ బాలకృష్ణ

(మొదటి పేజీ తరువాయి...)

ఆదేశాల మేరకు ఇప్పటికే పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా నిర్మూలన కోసం నషాముక్త్ భారత్ అభియాన్ ద్వారా ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. మాదక ద్రవ్యాలకు ప్రభావితమైన వారిని ఆ మహమ్మారి వ్యవసనాల నుండి బయట పడేసేందుకు డి ఎడిక్షన్ కేంద్రాలు కూడా నిర్వహించబడుతున్నాయన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు నేటి యువత బానిసలై తమ ఉజ్జ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. యువత మాధకద్రవ్యాల బారిన పడకుండా ఉండేలా అన్ని పాఠశాలలు, కళాశాలల్లో మాదకద్రవ్యాల వినియోగం కారణంగా కలిగే దుష్ప్రభావాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాదకద్రవ్యాల బానిసలై విముక్తిపొందిన వారితో మాదకద్రవ్యాల దుష్ప్రభావాలను గురించి తెలియజేసినట్లైతే , యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా రక్షించవచ్చన్నారు.

# యుద్ధాన్ని విరమించి శాంతి నెలకొల్పాలి

- అమెరికా సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించాలి.
- కార్పొరేట్ ప్రయోజనం కోసమే ఆపరేషన్ కగార్
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు.





**పాలేరు జూన్22 ప్రజా జ్యోతి:** అమెరికా అండదండలతో ఇరాన్ పై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను వెంటనే నిలిపివేసి శాంతి నెలకొల్పాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు కోరారు. ఆదివారం మండలంలోని మల్లేపల్లి గ్రామంలో సిపిఎం జనరల్ బాడీ సమావేశం చీర్ల రాధాకృష్ణ అధ్యక్షతన జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ అమెరికా అండదండలతోనే ఇజ్రాయిల్ పాలస్తీనాను ఆక్రమించేందుకు ప్రయత్నం చేస్తుందని ఇరాన్ పై దాడి చేసి పసిపిల్లలను, మహిళ లను, వృద్ధులు అని చూడకుండా చంపేస్తూ ఉన్మాదంతో వ్యవహరిస్తోందన్నారు. అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రజల నిలబడాలని పిలుపునిచ్చారు.ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలి.. ఛత్తీస్ గఢ్ లోని అటవీ ప్రాంతంలో ఉన్న ఖనిజ సంపదను కార్పొరేట్లకు అప్పగించడానికి మావోయిస్టులు, ఆదివాసీలు, అడ్డుగా ఉన్నారని కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను పట్టుకుని చిత్రహింసలకు గురిచేస్తూ అమానుషంగా చంపేస్తుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆపరేషన్ నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు.రైతులకు ధాన్యం బోనస్ వెంటనే చెల్లించాలి: సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్..రైతులు పండించిన సన్నరకం ధన్యానికి రాష్ట్ర ప్రభుత్వం క్వింటాలకు రూ .500 బోనస్ ను ఇస్తామని ప్రకటించిందని, కానీ రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు పంట బోనస్ ఇవ్వలేదని ఆయన విమర్శించారు. ఏసంగిలో సన్న రకం దాన్యాన్ని కొనుగోలు చేసిన రైతు దరికీ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బోనస్ ను అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్,జిల్లా కమిటీ సభ్యులు మల్లెల సన్మతరావు, మాజీ సర్పంచుల భారతి, తాళ్లూరి రవి,పాలేరు సోషల్ మీడియా కన్వీనర్ కార్తీక్, వీరబాబు, సాగర్,మాధవరావు, ముత్యాలు, ఉపేందర్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## కేతినేని వెంకటేశ్వర్లు కుటుంబాన్ని పరామర్శలు

- ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక రఘునాథపాలెం మండలం కోయచలక గ్రామం లో ఇటీవల అనారోగ్యంతో మరణించిన నామా వెంకటేశ్వర రావు మామగారైన కేతినేని వెంకటేశ్వర్లు చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ,ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్.ఈ కార్యక్రమం లో నున్నా శ్రీనివాస్, కొర్లపాటి రామారావు, మాదంశెట్టి హరిప్రసాద్, నున్నా వెంకటేశ్వర్లు, తోట వెంకటేశ్వర్లు, చెరుకూరి బిక్షమయ్య, నల్లమోతు వెంకటేశ్వర్లు, దొండపాటి వెంకటేశ్వర్లు, నున్నా గౌరీ శంకర్, నున్నా రమేష్, చలమల రామకృష్ణ, పైడిముక్కల వెంకటేశ్వర్లు, కలకోట వెంకటేశ్వర్లు, కొర్లపాటి రవి, చుంచు విజయ్ కుమార్, చావా శ్రీనివాస రావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## బండి కుటుంబాన్ని పరామర్శించిన డాక్టర్ మట్టా దయానంద్



**సత్తుపల్లి జూన్22(ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని గౌరి గూడెం గ్రామ మాజీ సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డి వారి మనవడు బండి మార్దేవ్ వెంకటేశ్వర రెడ్డి ఇటీవల మృతిచెందినారు. ఆదివారం ఆయన దిశ దినకర్మ కావడంతో రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఎం ఆర్ గార్డెన్లో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆయన హాజరైనారు. ఈ సందర్భంగా మార్దివ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, గాదె చెన్నారావు, దొడ్డ శ్రీనివాసరావు, మందపాటి కిషోర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## మాదకద్రవ్యలకు యువత దూరంగా ఉండాలి

- ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించే లక్ష్యంలో యువత భాగస్వామ్యం కావాలి: కారేపల్లి ఎస్సై



**కారేపల్లి, జనవరి 22, ప్రజా జ్యోతి:** మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించే లక్ష్యంలో యువత భాగస్వామ్యంమై ఆరోగ్యకరమైన సమాజం నిర్మించాలని కారేపల్లి ఎస్సై బి. గోపి యువతకు పిలుపునిచ్చారు. ఆదివారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినాన్ని పురస్కరించుకుని కారేపల్లి పోలీసుల ఆధ్వర్యంలో కారేపల్లి సెంటర్ లో యువతకు, ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై ప్రతి ఒక్కరికీ సమగ్ర అవగాహన అవసరమని అన్నారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం అనేది వ్యక్తిగతంగానే కాకుండా కుటుంబం, సమాజం దేశం పైన కూడా ప్రతికూల ప్రభావాన్ని కలిగిస్తుందని అన్నారు. తల్లిదండ్రులు ఇచ్చిన స్వేచ్ఛను విద్యార్థులు దుర్వినియోగం చేసుకోకుండా నైతిక విలువలు అలవర్చుకొని ఉజ్వలభవిష్యత్తుకు పునాది వేయాలని పేర్కొన్నారు.

## రైతుల ఖాతాల్లో 373 కోట్ల 82 లక్షల రైతు భరోసా నిధులు జమ

- జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక రైతుల ఖాతాల్లో ఇప్పటి వరకు 373 కోట్ల 82 లక్షల రైతు భరోసా నిధులు జమ చేసామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో 3 లక్షల 53 వేల 794 మంది రైతుల ఖాతాల్లో మొత్తం 436 కోట్ల 84 లక్షల 65 వేల 365 రూపాయలు జమ చేయాల్సి ఉండగా, ఇప్పటి వరకు 3 లక్షల 26 వేల 349 మంది రైతులకు 373 కోట్ల 82 లక్షల 71 వేల 666 రూపాయలను రైతు భరోసా వానాకాలం-2025 క్రింద రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు వ్యవసాయ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## స్టడీ సర్కిల్లో వానరుడు-నరావతరణ అనే పాఠాన్ని బోధిస్తున్న మంద సైదులు



**బోనకల్,జూన్22,(ప్రజా జ్యోతి ):** మండల కేంద్రంలోని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల భవనంలో నందు ఆదివారం కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షతన స్టడీ సర్కిల్ నిర్వహించడం జరిగింది.ఈ స్టడీ సర్కిల్లో వానరుడు-నరావతరణ అనే పాఠాన్ని మధిర రూరల్ మండలం సిపిఎం కార్యదర్శి మంద సైదులు, పాఠాన్ని బోధించారు.ఈ స్టడీ సర్కిల్లో జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కిలారు సురేష్, మండల కమిటీ సభ్యులు బంధం శ్రీనివాసరావు, గుగులోతు నరేష్, పిల్లలమర్రి వెంకట అప్పారావు, సిఐటియు మండల కన్వీనర్ బోయినపల్లి వీరబాబు, శాఖ సభ్యులు బూర్గుల అప్పాచారి, చేపూరి వెంకటేశ్వర్లు, ఎస్.కె షీలార్, ఎరగాని కృష్ణవేణి, ఉప్పర శ్రీను,మర్రి సాయికుమార్ తదితరులు స్టడీ సర్కిల్ కి హాజరైన వారిలో ఉన్నారు.

## అంగన్వాడి టీచర్ మహబూబికి నివాళులర్పించిన సిపిఐ(ఎం), సిఐటియు నాయకులు





**కారేపల్లి, జూన్ 22, ప్రజా జ్యోతి :** సింగరేణి మండలం గాదెపాడు గ్రామానికి చెందిన అంగన్వాడి టీచర్ సిపిఐ(ఎం) మండల కమిటీ సభ్యులు ఇస్మాయిల్ సతీమణి మహబూబీ కామేపల్లి మండలం ముచ్చర్ల స్టేజి సమీపంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మహబూబీ తీవ్రంగా గాయపడింది చికిత్స పొందుతూ శనివారం రాత్రి ఖమ్మం ఆసుపత్రిలో మృతి చెందింది. ఆమె మృతదేహాన్ని స్వగ్రామం గాదెపాడుకు తరలించారు. మహబూబ్ విషయం తెలుసుకున్న సీపీఐ(ఎం), సిఐటియు నాయకులు మృతదేహాన్ని ఆదివారం సందర్శించి సీఐటీయు పతాకాన్ని కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయు మండల కన్వీనర్ కే. నరేంద్ర అధ్యక్షతన జరిగిన సంతాప సభలో సీఐటీయు, సీపీఐ(ఎం) నాయకులు మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తగా సిఐటియూ లో మహబూబి చేసిన సేవలను కొనియాడారు. భర్త ఇస్మాయిల్ సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులుగా కొనసాగుతుండగా మహబూబి శ్రామికులు, మహిళా ఉద్యమం కోసం అంకిత భావంగా పనిచేశారన్నారు. ఆమె మరణం పార్టీకి, ఉద్యమానికి, కుటుంబానికి తీరని లోటన్నారు. నాయకులు భర్త ఇస్మాయిల్ కు సానుభూతి తెలిపారు. ఖమ్మం ఆస్పత్రిలో మహబూబి కి సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తుమ్మ విష్ణు, కళ్యాణం వెంకటేశ్వరరావు, రమ్య నివాళులు అర్పించగా గాదెపాడు లో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, దుగ్గి కృష్ణ, మండల కార్యదర్శి కే. నరేంద్ర, నాయకులు కే. ఉమావతి, కేసగాని ఉపేందర్, భూక్య లక్ష్మణ్, వజ్జా రామారావు, కల్తి రామచంద్రయ్య, రేగళ్ల మంగయ్య, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయు) నాయకురాలు దుగ్గి పాపారాణి, ఎస్. నాగమణి, శ్రీలక్ష్మి, అరుణ, రాణి తదితరులు ఉన్నారు.

## పొంగులేటి దెబ్బకు బలైతున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు

- ఇందిరమ్మ కమిటీల పేరుతో అర్హులకు మొండిచేయి

**తిరుమలాయపాలెం, జూన్ 22, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల విషయంలో అవకతవకలు సామాన్య మానవులకు మొండి చేయి చూపిస్తున్న గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మండలంలో జరిగే విషయాలలో నిజాలు బయట పెడుతున్న వార్తాపత్రికలను సైతం నిర్వీర్యం చేస్తూ కొత్త మంత్రికి కనబడని వైనం రాజకీయమే పరమావధి పేద ప్రజలు నాకెందుకు అనే పందాలో స్పందించని మంత్రి మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో ఇందిరమ్మ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లలో వైఫల్యం అర్హులకు కాదు రాజకీయమే పరమావధి అనే చందాన జరుగుతున్న వ్యవహారంలో పేద ప్రజల పక్షాన ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుందా అర్థం కాని అయోమయ స్థితిలో మండల ప్రజలు ప్రభుత్వ యంత్రాంగానికి వినతులు సమర్పిస్తున్న స్పందించని ఇందిరమ్మ ప్రభుత్వం కొత్త బిచ్చగాడు పొద్దెరగడు అనే చందాన ప్రభుత్వ పోగడ నడుస్తుందని ప్రజలు వాపోతున్నారు ఇకనైనా సంబంధిత అధికారులు స్థానిక మంత్రి స్పందించి అర్హులకే ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని కోరుకుంటున్న మండల ప్రజానీకం.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులన పంపిణీ చేసిన బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి



**తల్లాడ జూన్22(ప్రజా జ్యోతి):** తల్లాడ పట్టణంలోని కుసుమరాజు రమణ, సునీత, మూడు సురేష్, మోతి కుమారి, షేక్ రాబియా మొదలైన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అనం తరం బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి మాట్లాడుతూ ప్రభు త్వ హాస్పిటల్ లో వైద్యం చేయించుకొని సీఎం రిలీఫ్ ఫండ్ కి అప్లై చేసుకో వడం వల్ల ఈ చెక్కులను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం లబ్ధిదారులకు అందిస్తుందని తెలిపారు. ఈ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల విషయంలో ఎంతో ప్రాధాన్యత వహిస్తున్న సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ కు సీఎం రిలీఫ్ ఫండ్ తల్లాడ లబ్ధిదా రుల నుంచి మరియు తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ తరపునుంచి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ మంత్రి తుమ్మల చిత్ర పటాలకు పాలాభిషేకం

- వి వి పాలెం సొసైటీ చైర్మన్ రావూరి సైదులు బాబు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక రైతు భరోసా పథకం లో రైతుల ఖాతాల్లో నిధులు జమ చేసిన శుభ సందర్భంగా అల్లీపురం సెంటర్ లో రైతులు సంబరాలు వివీ పాలెం సొసైటీ చైర్మన్ రావూరి సైదుబాబు ఆధ్వర్యంలో పాలాభిషేకంలో పాల్గొన్న ఖమ్మం మార్కెట్ చైర్మన్ హనుమంతరావు సంక్రాంతి నాగేశ్వరరావు పత్తిపాటి వీరయ్య వెనిగండ్ల సత్యనారాయణ దమ్మాలపాటి సైదులు వెనిగండ్ల బాబురావు వెనిగండ్ల సత్యనారాయణ వెనిగండ్ల నాగేశ్వరరావుగుండె ఆదినారాయణ వడ్డేపూడి మల్లేశ్వరరావు పిల్లి కండ్ల శ్రీను చలగండ్ల నాగేశ్వరరావు, దొడ్డ వెంకటేశ్వర్లు, కత్తి శంకర్, మంద శీను, గద్దల నాగేశ్వరరావు, గుండె నాగరాజు, సామినేని రాంబాబు, సామినేని ముత్తయ్య, కొల్లి నరసింహారావు, స్వామినేని రామారావు, సామినేని సైదులు, రావూరి నాగరాజు, ముప్పారపు బాలకృష్ణ, ముప్పారపు ఉపేంద్రరావు, సామినేని రాంబాబు సుమారు 300 మంది రైతులు పాల్గొన్నారు.



# మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

- వారం రోజులపాటు అంతర్జాతీయ మాద కద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం
- ఎస్సై పొదిలి వెంకన్న





**బోనకల్, జూన్ 22, (ప్రజాజ్యోతి ):** అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్లోని ఎస్సై పొదిలి వెంకన్న మాదకద్రవ్యాల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జూన్ 20 నుంచి 26వ తేదీ వరకు అవగాహన కార్యక్రమం వారం రోజులపాటు నిర్వహించినట్లు ఆయన తెలిపారు, ఎస్ఐ మాట్లాడుతూ ప్రతీ ఏడాది జూన్ 26వ తేదీని అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినం గా పాటిస్తారని తెలిపారు, ఏ దేశ పురోగతి అయినా ఆ దేశ యువతపైనే ఆధారపడి ఉంటుందని, యువశక్తిని మించింది ఈ భూ మండలంలోనే లేదన్నది ఎవరూ కాదనలేని నిజమని అన్నారు, ఈ మధ్యకాలంలో మాదకద్రవ్యాల వినియోగం పెరిగిపోవడం, ఆ ప్రభావం యువతపైనే ఎక్కువగా ఉండడం ఆందోళన కలిగించే విషయమని ఈ మత్తుకు అలవాటు పడ్డారంటే వారి జీవితం చిత్తు అయినట్టేనని అన్నారు, డ్రగ్స్ తీసుకోవడం వల్ల కలిగే నష్టాలు, దుష్ప్రభావాలు, వాటిని అక్రమంగా రవాణా చేయడం వల్ల ఎదురయ్యే చట్టపరమైన చిక్కులపై అవగాహన కలిగించేందుకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు, చిన్నపిల్లలు, యువతే లక్ష్యంగా... డ్రగ్స్ సరఫరా చేసేవారు చిన్నపిల్లలు, యుక్త వయస్కులనే ఎరగా చేసుకుంటున్నారని అన్నారు, పేదింట్లో పుట్టి డ్రగ్స్‌కి అలవాటైన వారు నేరాలు చేయడానికి కూడా వెనకాడట్లేదని వీటిని కొనడానికి దొంగతనాలు చేయడం వంటి నేరాలకు పాల్పడుతున్నారని కొందరు డ్రగ్స్‌కు బానిసై సమయానికి అందక ఆత్మహత్యలు కూడా చేసుకుంటున్నారు. పాకెట్ మనీ ఇవ్వాలని ఇంట్లో వారిని ఇబ్బంది పెడుతూ, పదునైన వస్తువులు చూపించి వారిని భయపెడుతున్న సంఘటనలు చూస్తున్నాం. ఇలాంటి స్థితిలో వారు డబ్బు కోసం ఏదైనా చేయడానికి సిద్ధమై లేనిపోని చిక్కుల్లో ఇరుక్కుంటున్నారు. హత్యలు చేయడానికి సైతం వెనకాడకుండా చివరకు జైలు గోడల మధ్య మగ్గుతున్న వారూ ఉన్నారని .అమ్మానాన్నలు ఆలోచించండి 'మా పిల్లలు అందరిలా కాదు' అని వారిపై అపారమైన నమ్మకాన్ని పెట్టుకోవడం తప్పు కాదు. ఫ్రీడమ్ ఇచ్చినందుకు పిల్లలు అన్నీ మీకు తెలిసేలానే చేస్తారు అనుకోవడం తప్పు ని వారి మానసిక పరిస్థితిని ఎప్పుడూ గమనిస్తూ ఉండడం తల్లిదండ్రుల ప్రధాన బాధ్యతని పరిస్థితి చేజారిపోయాక ఏం చేసినా ప్రయోజనం ఉండదని గుర్తుపెట్టుకోవాలని ఎస్సై వెంకన్న సూచించారు.

# ఘనంగా దేవరపల్లి పట్టాభిరామ్ జన్మదిన వేడుకలు

- రక్తదానం చేసిన 150 మంది యువకులు
- పలు ప్రభుత్వ ప్రైవేటు దావ ఖానాలలో రోగులకు పండ్లు రొట్టె పాలు స్వీట్స్ వితరణ
- 40 మంది పేద పిల్లల కు భోజన వసతి ఏర్పాటు



**కల్లూరు జూన్ 22 (ప్రజా జ్యోతి) :** మండల పరిధి లింగాల గ్రామానికి చెందిన డి పి ఆర్ ట్రస్ట్ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సత్తుపల్లి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ప్రధాన అనుచరులు తెలంగాణ రాష్ట్ర బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు దేవరపల్లి పట్టాభిరామ్ 38వ జన్మదిన వేడుకలను పట్టణంలో మధిర రోడ్డులో గల డి యన్ పీ ఫంక్షన్ హాల్ లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు అభిమానులు నడుమ ఆదివారం అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. అందులో భాగంగా పట్టాభిరామ్ జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టాభిరామ్ తల్లిదండ్రులు దేవరపల్లి నాగప్రసాద్ అరుణ దంపతులు చేతులు మీదుగా బారీ కేక్ ను కట్ చేసి స్వీట్స్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. పట్టాభిరామ్ జన్మదినం సందర్భంగా యువకులు సుమారుగా 150 మంది ఖమ్మం సంకల్ప తలసీమియా సొసైటీ వారి ఆధ్వర్యంలో రక్తదానం చేశారు. పట్టణంలో ప్రభుత్వ ప్రైవేటు ధావఖానాలలో రోగులకు పండ్లు పాలు స్వీట్స్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. పట్టణంలో చంద్రుపట్ల రోడ్డులో గల సీ డీ ఐ కార్యదర్శి పాస్టర్ యునోష్ ఆధ్వర్యంలో 40 మంది పేద పిల్లలకు ఉచిత భోజనాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో లింగాల మాజీ గ్రామ సర్పంచ్ దేవరపల్లి అరుణ నాగప్రసాద్ దంపతులు మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు డాక్టర్ లక్కినేని రఘు మండల బి.ఆర్.ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు ప్రముఖ ప్రతాప్ ల్యాబ్ అధినేత పెడకంటి రామకృష్ణ, మాజీ జడ్ పీ టీ సీ సభ్యులు మేకల కృష్ణ పెద్ద బోయిన మల్లేశ్వరరావు కల్లూరు సొసైటీ అధ్యక్షులు బోబోలు లక్ష్మణరావు దేవరపల్లి భాస్కరరావు భాణోత్ కృష్ణ దేవరపల్లి కృష్ణ చైతన్య షేక్ కమ్లి మట్టూరు స్టాలిన్ మాజీ ఎంపీటీసీ సభ్యులు వేము కృష్ణ కళ్యాణ్ కిషోర్ మనోరమ ఈవెంట్స్ యువ అధినేత ఏపూరి హరీష్ రాము చారి బ్రదర్స్ దేవరపల్లి వెంకట్రావు మానుకొండ సురేష్ చావా శ్రీనివాస్ మట్టూరు రాజేష్ మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొరకొప్పు ప్రసాద్ కాటేపల్లి రజనీకాంత్ వైయన్ పురం మాజీ గ్రామ సర్పంచ్ రావి సూర్యనారాయణ రావు ముచ్చవరం బిఆర్ఎస్ పార్టీ నాయకులు సరాబు వెంకటేశ్వరరావు మోర్తాల పిచ్చిరెడ్డి మండల బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు శీలంశెట్టి కిరణ్ కుమార్ మాజీ మేజర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు దార్ల నరసింహారావు ఇర్ఫాన్ యువకులు రాజా మౌర్య చంద్ర మరీదు మురళీ సాయి మాధవ్ ఇజాజ్ జహీర్ అబ్దుల్ బాలు నాయక్ పట్టాభిరామ్ అభిమానులు మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.